# మధువనంలో 50 మంది విదేశీ సోదరీసోదరుల యొక్క సమర్పణా సమారోహం సందర్భంగా అవ్యక్తబాప్‌దాదా యొక్క మహావాక్యాలు...... 25-2-86

ఈరోజు బాప్‌దాదా విశేషంగా శ్రేష్ఠ రోజు యొక్క విశేష స్నేహపూర్వక శుభాకాంక్షలు ఇస్తున్నారు. ఈరోజు ఏ సమారోహం జరుపుకున్నారు? బాహ్య దృశ్యం సుందరంగానే ఉంది కానీ అందరి ఉత్సాహ ఉల్లాసాలు మరియు దృఢ సంకల్పం యొక్క, మనస్సు యొక్క ధ్వని మనోభిరాముడైన బాబాకి చేరుకుంది. ఈరోజుని విశేషంగా ఉత్సాహఉల్లాసాలతో నిండిన దృఢసంకల్ప సమారోహం అని అంటారు.ఎప్పటి నుండి అయితే బాబావారిగా అయ్యారో అప్పటి నుండి సంబంధం ఉంది మరియు ఉంటుంది.కానీ ఈ విశేషరోజుని విశేష రూపంగా జరుపుకున్నారు కనుక దృఢసంకల్పం చేశారా? ఏది ఏమైనా కానీ మాయా తుఫానులు వచ్చినా, ప్రజల ద్వారా రకరకాల విషయాలు వచ్చినా, ప్రకృతి అలజడి దృశాలు చూపించినా, లౌకిక మరియు అలౌకిక సంబంధాలలో ఏరకమైన పరిస్థితులు వచ్చినా, మనస్సులో సంకల్పాలు తుఫాను మాదిరిగా వేగంగా వచ్చినా - ఒక్క బాబా తప్ప మరెవ్వరు లేరు. ఒకే బలం, ఒకే నమ్మకం.... ఈ దృఢ సంకల్పం చేసారా? రెండు వేదికలపై కూర్చున్నారా? లేక ఒకే వేదికపై కూర్చున్నారా? 1. స్థూల వేదిక 2. ధృఢ సంకల్పం అంటే దృఢత అనే వేదిక. కనుక రెండు వేదికలపై కూర్చున్నారు కదా! చాలా సుందరమైన హారాన్ని కూడా ధరించారు. కేవలం ఈ హారం ధరించారా లేక సఫలత అనే హారం కూడా ధరించారా? సఫలత మీ కంఠహారం. దృఢతయే సఫలతకి ఆధారం. ఈ స్థూలహారంతో పాటు సఫలత హారం కూడా ధరించారు. బాబా రెండు దృశ్యాలు చూస్తున్నారు. కేవలం సాకార రూపం యొక్క దృశ్యం చూడటం లేదు. కానీ సాకార దృశ్యంతో పాటు వెనువెంట ఆత్మిక స్థితి. మనస్సు యొక్క దృఢసంకల్పం మరియు సఫలత యొక్క శ్రేష్ఠమాల ఈ రెండు చూస్తున్నారు. రెండు మాలలు, రెండు వేదికలు చూస్తున్నారు. అందరు దృఢ సంకల్పం చేసారు. చాలా మంచిది. ఏది ఏమైనా కానీ సంబంధం నిలుపుకోవాలి. పరమాత్మ ప్రేమను సదా నిలుపుకుంటూ సఫలత పొందాలి. సఫలత మీ కంఠహారం అనేది నిశ్చితం. ఒక్క బాబా తప్ప మరెవ్వరు లేరు - ఇదే దృఢసంకల్పం. ఎప్పుడైతే ఒకరే ఉంటారో అప్పుడు ఏకీరస స్థితి సహజంగా మరియు స్వతహాగా ఉంటుంది. సర్వసంబంధాలు అవినాశి త్రాడు కట్టబడింది కదా! ఒకవేళ ఒక సంబంధం తక్కువైనా కానీ అలజడి అవుతుంది. అందువలన సర్వ సంబంధాల త్రాడు కట్టబడి ఉంది. సంబంధం జోడించారు. సంకల్పం చేశారు. సర్వ సంబంధాలు ఉన్నాయా లేక ముఖ్య మూడు సంబంధాలేనా? సర్వ సంబంధాలు జోడిస్తే సర్వప్రాప్తులు లభిస్తాయి. సర్వ సంబంధాలు లేకపోతే ఏదొక ప్రాప్తి యొక్క లోటు ఉండిపోతుంది. అందరి సమారోహం అయ్యింది కదా! దృఢసంకల్పం చేయటం ద్వారా ఇక ముందు పురుషార్థంలో కూడా విశేష సహాయం లభిస్తుంది. ఈ విధి కూడా విశేషంగా ఉత్సాహ, ఉల్లాసాలని పెంచుతుంది. బాప్‌దాదా కూడా పిల్లలందరికీ దృఢ సంకల్ప సమారోహం యొక్క శుభాకాంక్షలు చెప్తున్నారు మరియు సదా అవినాశి భవ! అమరభవ! అనే వరదానాలు ఇస్తున్నారు. ఈరోజు ఆసియా గ్రూప్ కూర్చుని ఉన్నారు. ఆసియా యొక్క విశేషత ఏమిటి? విదేశీ సేవ యొక్క మొదటి గ్రూప్ జపాన్‌కు వచ్చింది. ఇది విశేషత కదా! సాకార బాబా యొక్క ప్రేరణ


Created by Universal Document Converter

ప్రకారం విశేషంగా విదేశీ సేవ యొక్క ఆహ్వానం మరియు ప్రారంభం జపాన్ నుండి అయ్యింది. కనుక స్థాపనలో ఆసియా మొదటి నెంబర్ కదా! మొదటి విదేశి ఆహ్వానం. ఇతర ధర్మంలోని ఆత్మలు ఆహ్వానించి పిలవటం అనేది ఆసియా నుండే మొదలైంది. మరి ఆసియా ఎంత అదృష్టవంతమైనది మరియు మరియు రెండవ విశేషత - అన్నింటికంటే భారతదేశానికి ఆసియా సమీపమైనది. సమీపంగా ఉండేవారిని గారాభమైనవారు ఉంటారు. అక్కడ బాబాకి గారాభమైన పిల్లలు దాగి ఉన్నారు. ప్రతి స్థానం నుండి ఎంత మంచి మంచి రత్నాలు వచ్చారు. సంఖ్య తక్కువే కానీ విశేష ఆత్మలు(క్వాలిటీ). శ్రమ యొక్క ఫలితం మంచిగాఉంది. ఈవిధంగా నెమ్మదినెమ్మదిగా ఇప్పుడు సంఖ్య పెరుగుతుంది. అందరూ స్నేహీలు! అందరూ ప్రియమైనవారే! అందరు ఒకరికంటే ఒకరు ఎక్కువ స్నేహి. బ్రాహ్మణ పరివారం యొక్క విశేషత ఇదే. ప్రతి ఒక్కరు ఇదే అనుభవం చేసుకుంటారు - అందరికంటే నాకే ఎక్కువ స్నేహం మరియు బాబాకి కూడా నేనంటే చాలా స్నేహం, నన్నే బాబా ముందుకి తీసుకువెళ్తూ ఉంటారు అని అంటారు. అందువలనే భక్తిమార్గం వారు చాలా మంచిగా ఒక చిత్రాన్ని అర్థసహితంగా తయారుచేసారు. ప్రతి ఒక్క గోపికతో గోపీవల్లభుని చూపించారు. కేవలం ఒక్క రాధతో లేదా 8 మంది పట్టపురాణీలతోనే కాదు. ప్రతి ఒక్క గోపికతో గోపీవల్లభుని చూపించారు. దిల్వాడామందిరానికి వెళ్తారు కదా అప్పుడు ఇది నా చిత్రం, ఇది నా గది అని అనుకుంటారు కదా! అలాగే మహానృత్యమండలిలో కూడా మీ అందరి చిత్రం ఉంటుంది. దీనిని మహానృత్యం అని అంటారు ఈ మహానృత్యానికి చాలా గొప్ప మహిమ ఉంది. బాప్‌దాదాకి ప్రతి ఒక్కరిపై ఒకరికంటే ఒకరిపై ఎక్కువ ప్రేమ ఉంది. బాప్‌దాదా ప్రతి ఒక్క బిడ్డ యొక్క శ్రేష్టభాగ్యాన్ని చూసి సంతోషిస్తున్నారు. ఎవరైనా కానీ కోట్లలో కొద్దిమందిలోని వారు. కోటానుకోట్ల భాగ్యవంతులు. ప్రపంచంలో ఉన్న కోట్లమంది లెక్కతో చూస్తే కొద్దిమందే కదా! జపాన్ ఎంత పెద్దది, కానీ బాబా పిల్లలు ఎంతమంది? అంటే కోట్లలో కొద్దిమందే అయ్యారు కదా! బాప్‌దాదా ప్రతి ఒక్కరి విశేషత, భాగ్యం చూస్తున్నారు. కోట్లలో కొద్దిమందే గారాభమైనవారు. బాబాకి అందరు విశేష ఆత్మలే! బాబా కొందరిని సాధారణంగా, కొందరిని విశేషంగా చూడరు. అందరు విశేషమే. ఇటువైపు ఎక్కువ వృద్ధి అవ్వాలి. ఎందుకంటే ఈవైపు డబల్ సేవ విశేషంగా ఉంది. 1.అనేకమైన ధర్మాలు మరియు ఇటువైపు సింధ్ నుండి వచ్చిన ఆత్మలు కూడా చాలామంది ఉన్నారు. వారికి చాలా మంచిగా సేవ చేయవచ్చు. వారిని సమీపంగా తీసుకువస్తే వారి సహయోగం ద్వారా మిగతా ధర్మాలవారి వరకు సహజంగా వెళ్ళవచ్చు. డబల్ సేవ ద్వారా డబల్‌వృద్ధి చేయవచ్చు. వారిలో మంచి రూపంలోనైనా లేదా వ్యతిరేక రూపంలోనైనా బీజం పడి ఉంది. పరిచయం ఉన్న కారణంగా సహజంగా సంబంధంలోకి వస్తారు. చాలా సేవ చేయవచ్చు. ఎందుకంటే సర్వాత్మలు మీ పరివారమే. బ్రాహ్మణులు అన్ని ధర్మాలల్లోకి చెదిరిపోయారు. బ్రాహ్మణులు లేని ధర్మం ఏదీ లేదు. మీరందరు అన్ని ధర్మాల నుండి వెలువడి వచ్చారు. బ్రాహ్మణ పరివారం మీ స్వంతవారిగా అనిపిస్తున్నారు కదా! ఏదో కర్మలఖాతా వలన వెళ్ళారు మరలా మీ పరివారానికి చేరుకున్నారు. ఏదోవిధంగా వచ్చి మీ సేవాభాగ్యం తీసుకోవడానికి నిమిత్తం అయ్యారు. ఇది తక్కువ భాగ్యం కాదు, చాలా శ్రేష్ట భాగ్యం. చాలా గొప్ప పుణ్యాత్ములుగా అవుతున్నారు. మహాదానులు, మహాన్ సేవాధారుల లిస్ట్‌లోకి వచ్చారు. కనుక నిమిత్తంగా అవ్వటం కూడా ఒక విశేషమైన బహుమతి. డబల్ విదేశీయులకి ఈ బహుమతి లభిస్తుంది. కొద్దిగా అనుభవం చేసుకున్నారు వెంటనే సెంటర్


Created by Universal Document Converter

స్థాపన చేయడానికి నిమిత్తమైపోయారు. చివర్లో వచ్చినా వేగంగా వెళ్ళటం ఇది కూడా విశేష బహుమతి. సేవ చేయడం ద్వారా ఎక్కువమందికి ఇదే స్మృతి ఉంటుంది - నిమిత్తంగా అయిన మేము ఏది చేస్తామో ఎలా నడుస్తామో అది చూసి ఇతరులు చేస్తారని. ఈరకంగా ధ్యాస రెండురెట్లు అయిపోతుంది. రెండురెట్లు ధ్యాసతో రెండురెట్లు సహాయం లభిస్తుంది. అర్ధమైందా? డబల్ విదేశీయులకి డబల్ సహాయం లభిస్తుంది. ఇప్పుడు అన్నివైపుల భూమి మంచిగా అయిపోయింది. దున్నిన తర్వాత భూమి మంచిగా అవుతుంది కదా! అప్పుడు ఫలాలు కూడా మంచిగా మరియు సహజంగా వస్తాయి. మంచిది. ఆసియా యొక్క పెద్ద మైక్ యొక్క ధ్వని భారతదేశానికి త్వరగా వ్యాపిస్తుంది. అందువలన ఇలాంటి మైక్‌ని తయారుచేయండి.

## ఆత్మికసేన - కల్పకల్పము విజయీలు...... 27-2-86

అవ్యక్త బాప్‌దాదా ఆఫ్రికా గ్రూప్‌తో మాట్లాడుతున్నారు :-

ఆత్మిక శక్తి సేన, పాండవసేన, ఆత్మిక సేన సదా విజయం యొక్క నిశ్చయం మరియు నషాలో ఉంటున్నారు కదా! ఇతర ఏ సేన అయినా యుద్ధం చేస్తుంటే విజయానికి గ్యారంటీ ఉండదు. విజయం నిశ్చితం అనే నిశ్చయం ఉండదు. కానీ ఆత్మిక సేన, శక్తి సేన అయిన మీరు - మేము కేవలం ఇప్పుడే విజయీలం కాదు, కల్పకల్పం విజయీ ఆత్మలం అనే నిశ్చయం యొక్క నషాలో ఉంటారు. కల్పపూర్వపు మీ విజయానికి స్మృతిచిహ్నా కథలను భక్తిమార్గంలో వింటూ వచ్చారు. పాండవుల విజయం యొక్క కథను ఇప్పుడు కూడా వింటున్నారు మరియు మీ విజయం యొక్క చిత్రాలను ఇప్పుడు కూడా చూస్తున్నారు. భక్తిలో కేవలం అహింసకి బదులు హింసారూపంలో చూపించేశారు. ఆత్మిక సేనకి బదులు శారీరక సేనని చూపించారు. మీ విజయం యొక్క మహిమని ఇప్పుడు కూడా భక్తుల ద్వారా విని సంతోషిస్తున్నారు. ప్రభు ప్రీతిబుద్ధి విజయంతి - విపరీత బుద్ధి వినశ్యంతి అనే మహిమ కూడా ఉంది. కల్పపూర్వపు మీ మహిమ ఎంత ప్రసిద్ధమైనది! విజయం నిశ్చితం అయిపోయిన కారణంగా నిశ్చయబుద్ధి విజయీ ఆత్మలు. కనుకనే మాలని కూడా విజయీ మాల అని అంటారు. కనుక నిశ్చయం మరియు నషా రెండూ ఉన్నాయి కదా! ఒకవేళ ఎవరైనా అడిగితే నిశ్చయంతో చెప్తారు విజయం లభించే ఉందని. విజయం లభిస్తుందో లేదో తెలియదు అనే సంకల్పం స్వప్నంలో కూడా రాలేదు. విజయం లభించే ఉంది. గత కల్పం తెలుసు మరియు భవిష్యత్తు కూడా తెలుసు. త్రికాలదర్శియై ఆ నషాతోనే చెప్తున్నారు. అందరు పక్కా కదా! ఒకవేళ ఎవరైనా ఇంకోసారి ఆలోచించండి, చూడండి అని అంటే ఏమంటారు? అనేకసార్లు చూశాము, ఏదైనా కొత్త విషయం అయితే చూడాలి, ఆలోచించాలి కానీ ఇదయితే అనేకసార్లు జరిగింది, ఇప్పుడు తిరిగి జరుగుతుందని చెప్తారు కదా! ఇలాంటి నిశ్చయబుద్ధి జ్ఞాని యోగి ఆత్మలు కదా!

ఈరోజు ఆఫ్రికా గ్రూపు వారి అవకాశం. ఇప్పుడు అయితే అందరు మధువన నివాసీయులే; శాశ్వత చిరునామా అయితే మధువనం కదా! అది సేవాస్థానం, సేవాస్థానం మీ ఆఫీస్, మధువనం మీ ఇల్లు. సేవ కోసం ఆఫ్రికా, ఉత్తరప్రదేశ్ ...ఇలా నలువైపులకి వెళ్ళారు. ధర్మం మార్చుకున్నారు,

Created by Universal Document Converter